## క్లుప్తంగా

### ప్రొఫెసర్ దేవప్రసాద్ రాజుకు అరుదైన గౌరవం


పురస్కారం అందుకుంటున్న దేవప్రసాద్‌రాజు

**తిరుపతి సిటీ:** ఎస్వీయూ ఫిజిక్స్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన ప్రొఫెసర్ బి.దేవప్రసాద్ రాజుకు ప్రముఖ శాస్త్రవేత్త సేతు గుణశేఖరన్ పురస్కారం లభించింది. భౌతిక శాస్త్రంలో బోధన, పరిశోధన, విస్తరణ రంగాల్లో ఆయన చేసిన కృషికి గుర్తింపుగా తమిళనాడుకు చెందిన శ్రీ విద్యా ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఈ పురస్కారానికి ఎంపిక చేసింది. తమిళనాడు క్రిష్ణగిరి జిల్లా కట్టేరిలో బుధవారం జరిగిన అంతర్జాతీయ సదస్సులో కళాశాల నిర్వాహకులు ఆయనకు పురస్కారాన్ని అందజేసి సత్కరించారు. ఆయన ఇప్పటికే వందకు పైగా పరిశోధనా వ్యాసాలు రాశారు. ప్రస్తుతం ఆయన ఎస్వీయూ రీసెట్ కన్వీనర్‌గా వ్యవహరిస్తున్నారు. వర్సిటీ అధ్యాపకులు, సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు.

### ఘనంగా టీటీడీ పాఠశాలల వార్షికోత్సవం

**తిరుపతి ఎడ్యుకేషన్:** తిరుపతిలో టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కోదండరామ స్వామి ఇంగ్లీష్ మీడియం పాఠశాల 36వ క్రీడా, వార్షికోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. టీటీడీ రిటైర్డ్ విద్యాశాఖాధికారి కె.నాగరాజు మాట్లాడుతూ టీటీడీ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులు సత్ప్రవర్తన, క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. తిరుపతి డీవైఈవో ఆనందరెడ్డి, ఎంఈవో బాలాజీ మాట్లాడుతూ రానున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని కోరారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. హెచ్‌ఎం సురేంద్రబాబు, రిటైర్డ్ హెచ్‌ఎం బీఎస్ఆర్.శర్మ తదితరులు పాల్గొన్నారు. అలాగే వేంకటేశ్వర ప్రాచ్యోన్నత పాఠశాల 68వ క్రీడా, వార్షికోత్సవం, అలాగే ఎస్‌జీఎస్ ఉన్నత పాఠశాల 39వ క్రీడా, వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. టీటీడీ న్యాయాధికారి వై.వీరరాజు, చీఫ్ ఆడిట్ ఆఫీసర్ కేఎస్.శేషశైలేంద్ర మాట్లాడారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఆకాంక్షించారు. పాఠశాల హెచ్‌ఎం చంద్రయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### టీడీఆర్ బాండ్లపై ఆనం తప్పుడు ప్రచారం


మాట్లాడుతున్న కంచి రాము

**తిరుపతి కల్చరల్:** తనకు టీడీఆర్ బాండ్లలో రూ.61.2 కోట్లు వచ్చాయని, తన భూమికి సంబంధించి టైటిల్ లేదని టీవీ లైవ్ షోలలో ఆనం వెంకటరమణారెడ్డి తప్పుడు ఆరోపణలు చేయడం దుర్మార్గమని తిరుపతి టింబర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కంచి రాము ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన బుధవారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. తనకు సంబంధించిన 118 అంకణాల స్థలం మాస్టర్ ప్లాన్ రోడ్‌లో పోగొట్టుకోవడంతో నగర పాలక సంస్థ నుంచి రూ.61.2 కోట్లు టీడీఆర్ బాండ్ల రూపంలో తీసుకున్నానని నెల్లూరులో ఉండే వ్యక్తి తప్పుడు ప్రచారం చేయడం దారుణమన్నారు. టీడీఆర్ బాండ్లు మార్కెట్లో 30 శాతం విలువతో మాత్రమే అమ్ముడు పోతాయన్న కనీస జ్ఞానం లేకుండా ఆనం మాట్లాడడం బాధాకరమన్నారు. రూ.61 కోట్లు బాండ్లు తీసుకున్నట్టు ఆరోపిస్తున్న ఆనంకు రూ.30 కోట్లకే టీడీఆర్ బాండ్లు అమ్ముతానని, ఇందులో ఆయనకే 30 కోట్లు మిగులుతుందని చురకలు అంటించారు. విమర్శలు చేసే ముందు వాస్తవాలు తెలుసుకోవాలని, తప్పుడు మాటలతో నిజాలను వక్రీకరించి మాట్లాడే విధానాన్ని మార్చుకోవాలని హితవు పలికారు. తనపై వ్యక్తి గత విమర్శలు చేసి తన వ్యక్తిత్వాన్ని దిగజార్చిన ఆనం వెంకటరమణారెడ్డిపై పరువు నష్టం దావా వేస్తానని తెలియజేశారు.

### మాతృభాషను కాపాడుకుందాం


తెలుగుతల్లి చిత్ర పటానికి పూజలు చేస్తున్న అధ్యాపకులు

**పాకాల :** మాతృభాష తెలుగును కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మొహిద్దీన్ బాషా తెలిపారు. కళాశాలలో బుధవారం అంతర్జాతీయ తెలుగు భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. తెలుగు తల్లి చిత్ర పటానికి పూలమాల వేసి పూజలు చేశారు. తెలుగు అధ్యాపకులు ఈశ్వర్‌బాబు మాట్లాడుతూ మాతృభాష దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. మాతృభాషలో మంచి ప్రావీణ్యం ఉంటే ఇతర భాషలను సులభంగా నేర్చుకోవచ్చన్నారు. విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. వైస్ ప్రిన్సిపాల్ సురేంద్ర, అధ్యాపకులు మాశిలామణి, మోహన్‌బెహర, మాధవి, ఆదిశేఖర్‌రెడ్డి, రమణమ్మ, రవి, విష్ణుప్రియ, లక్ష్మీప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

# జగనన్నతోనే మహిళా సాధికారత


తిరుపతి 30వ డివిజన్‌లో మహిళల ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న భూమన అభినయ్‌రెడ్డి

- రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా పాలన
- యువతను ఆదరిస్తే శరవేగంగా అభివృద్ధి
- డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి


భూమన అభినయ్‌రెడ్డిని ఆప్యాయంగా పలకరిస్తున్న మహిళలు

**తిరుపతి మంగళం:** రాష్ట్రంలోని ప్రతి అక్కా, చెల్లి, అమ్మ సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా బాగుంటేనే వారి ఇంటితో పాటు రాష్ట్రం బాగుంటుందన్న ఆలోచనతో అనేక సంక్షేమ పథకాలను అందించి మహిళా సాధికారతను తీసుకువచ్చిన ఏకైక నాయకుడు సీఎం జగనన్న అని డిప్యూటీ మేయర్, వైఎస్సార్ సీపీ తిరుపతి సమన్వయకర్త భూమన అభినయ్‌రెడ్డి చెప్పారు. ఆయన బుధవారం తిరుపతి 30వ డివిజన్‌లో మహిళలు, 50వ డివిజన్‌లో శ్రీధర్‌రెడ్డి నిర్వహించిన ఆత్మీయ సమావేశాల్లో పాల్గొన్నారు. ఆయనకు స్థానికులు హారతులు పట్టి ఘన స్వాగతం పలికారు. సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చేసినంత మేలు గతంలో ఏ నాయకుడూ చేయలేదని మహిళలు చెప్పారు. జగనన్న అందించిన అమ్మ ఒడి, వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ చేయూత, జగనన్న చేదోడు ఇలా అనేక పథకాలను అందించి తమ జీవితాల్లో వెలుగులు నింపారని సంతోషం వ్యక్తం చేశారు. తిరుపతిలో గతంలో ఎన్నడూ లేనంతగా అభివృద్ధిని ఈ నాలుగేళ్లలో చేశారని కొనియాడారు. వచ్చే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి రుణం తీర్చుకుంటామని ముక్తకంఠంగా చెప్పారు. ఈ సందర్భంగా భూమన అభినయ్‌రెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఓటు వేసేందుకు ప్రజలు గంట సమయం కేటాయిస్తే, వైఎస్సార్ సీపీ అభ్యర్థి గెలిచిన తర్వాత నగర ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం ఐదేళ్లు బాధ్యతగా పనిచేస్తారని వివరించారు. నాలుగేళ్లలో తిరుపతిని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి పథంలోకి తీసుకొచ్చామని, 20 ఏళ్లలో ఎవరికీ సాధ్యం కాని పనులు చేసినట్టు వివరించారు. 22 మాస్టర్ ప్లాన్ రోడ్ల నిర్మాణంతో తిరుపతి నగరంలోని రహదారులు స్వర్గధామంగా మారాయని సగర్వంగా చెప్పారు. మహనీయులను గుర్తు చేసుకుంటూ వారి పేర్లను రోడ్లకు పెడుతున్నామని తెలిపారు. రానున్న రోజుల్లో తిరుపతిని క్రైం ఫ్రీ సిటీగా, అత్యంత పరిశుభ్రమైన నగరంగా తీర్చిదిద్దనున్నట్లు చెప్పారు. అందరూ ఎన్నికల సమయంలో వచ్చి ఓట్లు వేస్తే అవిచేస్తాం, ఇవి చేస్తామంటూ గొప్పలు చెప్పి తర్వాత మరిచిపోతుంటారని, మాట చెప్పి మరిచిపోయే తత్వం తమ ప్రభుత్వానికి చేతకాదని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని ఆదరించి ఫ్యాను గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## గంగమ్మ ఆలయ పనుల పరిశీలన


పనులను పరిశీలిస్తున్న టీటీడీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి, మేయర్ శిరీష

**తిరుపతి కల్చరల్:** తాతయ్యగుంట గంగమ్మ ఆలయ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని టీటీడీ చైర్మన్, ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి ఈవో మమతను ఆదేశించారు. ఆయన బుధవారం పనులను పరిశీలించారు. ఆయన ముందుగా గంగమ్మను దర్శించుకున్నారు. ఆయనకు అర్చకులు అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు. పనుల్లో జాప్యం లేకుండా త్వరగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. రానున్న గంగమ్మ జాతర నాటికి ఇబ్బందులు తలెత్తకుండా ప్రధాన నిర్మాణాలను పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో మేయర్ డాక్టర్ శిరీష పాల్గొన్నారు.

### ముగ్గురికి జరిమానా

**తిరుపతి లీగల్:** మద్యం తాగి తిరుపతిలో వాహనాలను నిర్లక్ష్యంగా నడుపుతున్న ముగ్గురికి ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున జరిమానా విధిస్తూ తిరుపతి నాలుగో అదనపు జూనియర్ సివిల్ జడ్జి గ్రంధి శ్రీనివాస్ బుధవారం తీర్పు చెప్పారు. గురుభూషణ నాయుడు, హరిబాబు, లింగోవన్‌పై తిరుపతి ట్రాఫిక్ పోలీసులు కేసులు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచారు.

### ఎస్‌జీఎస్‌లో ఘనంగా మాతృభాషా దినోత్సవం


మాతృభాషాదినోత్సవంలో అధ్యాపకులు, విద్యార్థులు

**తిరుపతి సిటీ:** స్థానిక ఎస్‌జీఎస్ ఆర్ట్స్ కళాశాలలో బుధవారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ బి సత్యనారాయణ మాట్లాడుతూ మాతృభాషను సంరక్షించుకోవలసిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు. ఆధునిక యుగంలో విద్యార్థులకు ఎంతో అవసరమైన ఇంగ్లీషు భాషపై పట్టు సాధించాల్సి అవసరం ఉందన్నారు. అనంతరం జరిగిన వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. పద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ నారాయణమ్మ మాట్లాడుతూ అమ్మ ఒడి, బడి, గుడి మాతృభాషకు నిలయాలన్నారు. తెలుగు విభాగాధిపతి క్రిష్ణవేణి, భువనేశ్వరి, విద్యులత, వసుధ, అన్నపూర్ణ, రమేష్, వరప్రసూన, కస్తూరి, శోభ, అన్నమ్మ, రచయిత కన్నయ్య పాల్గొన్నారు.

## ఆనం.. అసత్యపు ఆరోపణలు మానుకో


మాట్లాడుతున్న బత్తుల అరుణ్ యాదవ్

**తిరుపతి కల్చరల్:** ఎన్నికల నేపథ్యంలో టీడీపీ నేత ఆనం వెంకటరమణారెడ్డి అసత్యపు ఆరోపణలు చేస్తూ చంద్రబాబు మెప్పు కోసం బ్రోకరిజం రాజకీయాలు చేయడం మానుకోవాలని వైఎస్సార్ సీపీ సేవాదళ్ అధ్యక్షుడు బత్తుల అరుణ్ యాదవ్, గంగమ్మ ఆలయ కమిటీ సభ్యురాలు రమణమ్మ, సోషల్ మీడియా కార్యదర్శి బొచ్చు ప్రకాష్ హితవు పలికారు. వారు బుధవారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. తిరుపతిలో జరుగుతున్న అభివృద్ధిని, ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి, డెప్యూటీ మేయర్ భూమన అభినయరెడ్డికి ప్రజల నుంచి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక స్థానిక టీడీపీ నేతలు ఎక్కడో నెల్లూరులో ఉండే ఆనం వెంకటరమణారెడ్డితో అసత్యాలు ప్రచారం చేయించడం సిగ్గుమాలిన చర్య అన్నారు. ప్రస్తుతం తిరుపతి నగరంలో ఎన్నడూ చూడని అభివృద్ధి పనులను భూమన కరుణాకరరెడ్డి, భూమన అభినయరెడ్డి చేస్తున్నారని వివరించారు. వాస్తవాలు గ్రహించకుండా వ్యక్తిగత విమర్శలతో రాజకీయ పబ్బం గడుపుకోవడమే టీడీపీ నేతల నైజమన్నారు. ఇప్పటికైనా తప్పుడు ఆరోపణలు మానుకోవాలని, లేని పక్షంలో చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. నేతలు బాబు యాదవ్, పద్మజ, రాజేశ్వరి, నరసింహులు పాల్గొన్నారు.

### తిరుచ్చిపై సీతారామలక్ష్మణుల కటాక్షం


తిరుచ్చిపై ఊరేగుతున్న స్వామి, అమ్మవార్లు

**చంద్రగిరి:** శ్రీనివాసమంగాపురంలోని కల్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయ అనుబంధ సీతారాముల ఆలయంలో స్వామి, అమ్మవార్లకు బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి జన్మనక్షత్రం పునర్వసు సందర్భంగా ఉదయం స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం సాయంత్రం సీతారామలక్ష్మణులు బంగారు తిరుచ్చిపై నాలుగు మాడ వీధుల్లో ఊరేగుతూ భక్తులను అనుగ్రహించారు. ఆలయ స్పెషల్ డిప్యూటీ ఈఓ వరలక్ష్మీ, ఆలయ ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్, అర్జితం ఇన్‌స్పెక్టర్ ధనశేఖర్ పాల్గొన్నారు.

### శ్రీవారి సేవలో ప్రముఖులు


ఆలయం ఎదుట డ్రమ్స్ శివమణి

**తిరుమల:** శ్రీవారిని బుధవారం రాష్ట్ర మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు, డ్రమ్స్ శివమణి దర్శించుకున్నారు. వీరికి ఆలయ అధికారులు ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు చేశారు. అనంతరం లడ్డు, ప్రసాదాలతో సత్కరించారు.

# రాష్ట్రంలో విద్యకు పెద్దపీట

- తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి
- ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గదుల నిర్మాణానికి భూమి పూజ
- రూ.2 కోట్ల ఆర్థిక సాయం అందించడం గొప్ప విషయం


రూ.2 కోట్లతో తరగతి గదుల నిర్మాణానికి భూమి చేస్తున్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, ఎంపీపీ బాలం యుగంధర్ రెడ్డి, దాత వలసారెడ్డి శివప్రసాద్‌రెడ్డి

**భాకరాపేట:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రాష్ట్రంలో విద్యకు పెద్ద పీట వేశారని తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి తెలిపారు. జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ వలసారెడ్డి సిద్ధరామిరెడ్డి జ్ఞాపకార్థం ఆయన తనయుడు వలసారెడ్డి శివప్రసాద్‌రెడ్డి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్ఫూర్తితో రూ.2 కోట్లతో చిన్నగొట్టిగల్లులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తరగతి గదుల నిర్మాణానికి పూనుకున్నారు. బుధవారం భూమి పూజ చేపట్టారు. ఇందులో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని భూమి పూజ చేశారు. ఆయన మాట్లాడుతూ విద్యాభివృద్ధికి సంకల్పించే వారు చరిత్రలో నిలిచిపోతారని తెలిపారు. కళాశాలలో తరగతి గదుల నిర్మాణానికి రూ.2 కోట్ల ఆర్థిక సాయం అందిస్తున్న శివప్రసాద్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 13 గదులు ఉన్నాయని తెలిపారు. ఇందులో కళాశాల కార్యాలయం-1, తరగతి గదులు-6, స్టాఫ్ రూమ్-1, లాబ్స్-4, లైబ్రరీ-1, చొప్పున నారి(ర్మా)ణం చేపట్టనున్నారు. నిర్మాణాల అనంతరం వలసారెడ్డి సిద్ధరామిరెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలగా నామకరణకు ఇంటర్మీడియట్ బోర్డు ఆమోదం తెలిపినట్లు శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో వలసారెడ్డి కృష్ణారెడ్డి, ఎంపీపీ బాలం యుగంధర్‌రెడ్డి, జెడ్పీటీసీ స్వరూప, సర్పంచ్ మనోహర్, పార్టీ మండల అధ్యక్షుడు కొండారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఖదీర్‌అహ్మద్, డివిజన్ అధ్యక్షుడు అక్బర్, బావాజీ, నాయకులు భాస్కర్‌రెడ్డి, విద్యానికేతన్ ప్రిన్సిపాల్ పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి


ఎస్వీయూలో మాట్లాడుతున్న భూమన అభినయ్‌రెడ్డి

- డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి
- ఎస్వీయూ ఉద్యోగులతో ఆత్మీయ సమావేశం


సమావేశానికి హాజరైన ఎస్వీయూ ఉద్యోగులు

**తిరుపతి సిటీ:** ఎస్వీయూలో పనిచేసే ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని డిప్యూటీ మేయర్, వైఎస్సార్ సీపీ తిరుపతి సమన్వయకర్త భూమన అభినయ్‌రెడ్డి తెలిపారు. ఆయన బుధవారం ఎస్వీయూలోని ప్రకాశం క్వార్టర్స్‌లో వైఎస్సార్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కే మురళిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వర్సిటీ ఉద్యోగుల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ వర్సిటీ అభివృద్ధికి జగనన్న ప్రభుత్వం ఎంతో కృషి చేసిందని గుర్తు చేశారు. ఎస్వీయూలో పారిశుద్ధ్యంపై మరింత దృష్టి సారిస్తామన్నారు. క్వార్టర్స్‌కు కళ్యాణి డ్యామ్ నీటిని అందించే ప్రక్రియను త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. వర్సిటీలో పని చేస్తున్న ఎన్ఎంఆర్, టైమ్ స్కేల్ ఉద్యోగుల జీతాలు 2019కు ముందు రూ.7500 మాత్రమే ఉండేవని, సీఎం జగనన్న రూ.21,500కు పెంచారని చెప్పారు. ఉద్యోగుల వినతి మేరకు మరింత పెంచేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రిటైర్డ్ అవుతున్న, అకాల మరణం చెందిన ఎన్ఎంఆర్, టైమ్ స్కేల్ సిబ్బందికి రూ.5 లక్షలు చెల్లించేలా ప్రయత్నిస్తున్నామని తెలిపారు. ఈ విషయంపై ఇప్పటికే వీసీ, ఉన్నతాధికారులతో చర్చించామని, వచ్చే పాలక మండలి సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. తిరుపతి నగర అభివృద్ధి, పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని వైఎస్సార్ సీపీని ఆదరించి ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని కోరారు. శెట్టిపల్లిలో ఐటీ హబ్‌ను ఏర్పాటు చేసి పిల్లల భవిష్యత్తుకు తోడ్పాటు నందిస్తామన్నారు. నేరరహిత నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. వైఎస్సార్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కే మురళిరెడ్డి మాట్లాడుతూ డిప్యూటీ మేయర్ పదవి చేపట్టిన భూమన అభినయ్‌రెడ్డి అనతి కాలంలోనే తిరుపతి రూపురేఖలు మార్చారని కొనియాడారు. ఎస్వీయూ ఉద్యోగుల సమస్యలపై ఇప్పటికే ఉన్నతాధికారులతో చర్చించారని గుర్తు చేశారు. అనంతరం వర్సిటీ ఉద్యోగులు అభినయ్‌రెడ్డిని గజమాలతో సత్కరించారు. ఈ సమావేశంలో 23వ డివిజన్ కార్పొరేటర్ రామస్వామి వెంకటేశ్వర్లు, మధుసూదన్‌నాయుడు, రఘురామిరెడ్డి, ప్రొఫెసర్లు వివేకానందరెడ్డి, ఉమామహేశ్వర్‌రెడ్డి, నారాయణరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, ఉద్యోగ సంఘం నాయకులు శంకర్, లోకేష్, మఠంగిరి, గౌరి, గౌతమి, భరత్‌రెడ్డి,తారక్, సుమారు 750మంది ఎస్వీయూ ఉద్యోగులు పాల్గొన్నారు.

## సుందర తిరుపతి కోసం ఆదరించండి


మహిళా సంఘాల ప్రతినిధులు, మహిళలతో భూమన అభినయరెడ్డి, ఎస్‌కే బాబు

**తిరుపతి కల్చరల్:** తిరుపతి నగరం మరింత అభివృద్ధి చెందేందుకు అవకాశం కల్పించి ఆదరించాలని డెప్యూటీ మేయర్, వైఎస్సార్ సీపీ తిరుపతి నియోజకవర్గ సమన్వయ కర్త భూమన అభినయరెడ్డి కోరారు. 12వ డివిజన్‌లో బుధవారం స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుడు ఎస్‌కే.బాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళా సంఘాల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ గతంలో పనిచేసిన నేతలు ప్రస్తుతం తాము చేసిన అభివృద్ధిలో 5 శాతం పనులైనా చేశారా అన్న విషయాన్ని గుర్తించాలన్నారు. తక్కువ సమయంలో మాస్టర్ ప్లాన్ రోడ్లు, ఫ్రీలెఫ్ట్‌లు ఏర్పాటుచేసినట్టు చెప్పారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థిని గెలిపిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. అనంతరం మహిళలు భూమన అభినయరెడ్డిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కోటూరి ఆంజనేయులు, టౌన్ బ్యాంక్ వైస్ చైర్మన్ వాసు యాదవ్, డైరెక్టర్ అమరనాథ్‌రెడ్డి, అంకాలమ్మ ఆలయ చైర్మన్ లక్ష్మయ్య, నేతలు నల్లానిబాబు, తాళ్లూరి ప్రసాద్, కోటూరి శశి, ఎస్‌కే.జానీ, ఆమోస్, గంగమ్మ ఆలయ కమిటీ సభ్యుడు హరినాథ్‌రెడ్డి, సాయికుమారి పాల్గొన్నారు.

### ఆకట్టుకుంటున్న జ్యువెలరీ ప్రదర్శన


తాజ్ హోటల్లో ఆకట్టుకున్న జ్యువెలరీ ప్రదర్శన

**తిరుపతి కల్చరల్:** తనపల్లి రోడ్డులోని తాజ్ హోటల్లో ఏర్పాటు చేసిన వీబీజే ఉమ్మడి బంగారు జ్యువెలర్స్ ప్రదర్శన చూపరులను ఆకట్టుకుంటోంది. ఈ ప్రదర్శన గురువారం కూడా ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## డేటా విశ్లేషణలో గణాంక శాస్త్రానిది ప్రధాన భూమిక


విజేతలకు బహుమతులు అందజేస్తున్న అధ్యాపకులు

**తిరుపతి సిటీ:** ప్రతి రంగంలోనూ డేటాను విశ్లేషణ చేయడంలో గణాంక శాస్త్రం ప్రధాన భూమిక పోషిస్తోందని ఎస్‌జీఎస్ కళాశాల ప్రిన్సిపాల్ బి సత్యనారాయణ తెలిపారు. ఎస్‌జీఎస్ కళాశాల సమావేశ మందిరంలో బుధవారం నేషనల్ శ్యాంపుల్ సర్వే ఆఫీస్ (ఎన్ఎస్ఎస్‌వో) కడప ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో డేటా సైన్స్ వినియోగం, ఆవశ్యకత, ఉపాధి అవకాశాలు అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మానవుని జీవితంలో డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, మెషిన్ లర్నింగ్ వంటి రంగాల్లో గణాంకశాస్త్ర ఆవశ్యకత ఎంతో ఉందన్నారు. డేటాను విశ్లేషించి దాని నుంచి తీర్మానాలను రూపొందించేందుకు గణాంక శాస్త్రం అవసరమన్నారు. అనంతరం గణాంకశాస్త్ర ప్రాముఖ్యతపై నిర్వహించిన క్విజ్‌లో ప్రతిభ చూపిన ఎస్‌డీహెచ్‌ఆర్, ఎమరాల్డ్స్, సీకాం విద్యార్థులకు బహుమతులు, ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఎన్ఎస్ఎస్‌వో ఉప సంచాలకులు ఈ రమేష్, వైస్ ప్రిన్సిపాల్ చంద్రకేశవులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికురాలిపై దాడి


చికిత్స పొందుతున్న వెంకటలక్ష్మి

**తిరుపతి తుడా:** తిరుపతి రుయా ఆసుపత్రిలో పారిశుద్ధ్య కార్మికులు, సంబంధిత కాంట్రాక్ట్ సంస్థ సిబ్బందితో నెలకొన్న విభేదాలు భగ్గుమన్నాయి. జీవో ప్రకారం వేతనాలు ఇవ్వాలని పారిశుద్ధ్య కార్మికులు ఇటీవల రుయాలో ఆందోళనకు దిగారు. అనంతరం వారికి విధులు కేటాయించలేదు. ఈ క్రమంలో వెంకటలక్ష్మి అనే పారిశుద్ధ్య కార్మికురాలు ఏ వన్ కాంట్రాక్ట్ సంస్థ సూపర్‌వైజర్లను నిలదీసింది. దీంతో సూపర్‌వైజర్లు తోటి కార్మికులతో ఆమెపై దాడి చేయించారు. ఒక మహిళ సర్జరీ కత్తితో వెంకటలక్ష్మిపై దాడి చేసింది. ఆమె చేయి అడ్డం పెట్టడంతో ఎడమ చేతికి గాయమైంది. ఆమెను రుయాలోని అత్యవసర విభాగానికి తరలించారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులతో కలిసి అసోసియేషన్ నాయకులు అసిస్టెంట్ ఆర్‌ఎంవో డాక్టర్ హరికృష్ణను కలిసి సంబంధిత కాంట్రాక్టు సంస్థపై చర్యలు తీసుకోవాలని, దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు. బాధితురాలు వెంకటలక్ష్మి విలేకరులతో మాట్లాడుతూ మస్టర్ ఎందుకు వేయలేదని అడిగిన తనపై సూపర్‌వైజర్లు తోటి పారిశుద్ధ్య కార్మికులతో దాడి చేయించారని కన్నీటి పర్యంతమైంది. దాడి చేసిన వారిపైన, చేయించిన వారిపైన కఠిన చర్యలు తీసుకోవాలని కోరింది.

**పట్టించుకోని అధికారులు**

రుయాలో కొన్ని రోజులుగా పారిశుద్ధ్య కార్మికుల మధ్య వివాదం నెలకొంది. పారిశుద్ధ్య నిర్వహణను పర్యవేక్షిస్తున్న ఏ వన్ కాంట్రాక్ట్ సంస్థ తీరును నిరసిస్తూ నెల రోజులుగా కార్మికులు ఆందోళన చేస్తున్నారు. ప్రభుత్వ జీవో ప్రకారం వేతనాలు చెల్లించాలని, 202 మంది చేయాల్సిన పనిని 95 మందితో చేయిస్తూ పని భారం మోపుతున్నారని ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలో కార్మికులు రెండు గ్రూపులుగా విడిపోయి ఒకరిపై ఒకరు దాడులకు దిగుతున్నారు. రుయా పరిపాలన భవనం వద్ద తరచూ ఆందోళనలు చేపడుతున్నారు. ఇంత జరుగుతున్నా ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

## క్లుప్తంగా

### గొప్పవారిని ఆదర్శంగా తీసుకోవాలి



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపాల్ ఉమామహేశ్వరి

పాకాల : విద్యార్థులు గొప్పవారిని ఆదర్శంగా తీసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వి.ఉమామహేశ్వరి తెలిపారు. కళాశాలలో బుధవారం 49వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలని, చెడు అలవాట్లకు బానిసలు కావద్దన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అధ్యాపకులు జయచంద్రన్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మొహిద్దీన్‌బాషా, పీవోఎస్‌ఏ ట్రెజరర్ జీవీ.ప్రసాద్, హెచ్‌ఎం మహ్మద్‌రఫి తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా గంగమ్మ జాతర



ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

రామచంద్రాపురం: మండలంలోని అనుప్పల్లి పంచాయతీ గడ్డకిందపల్లిలో బుధవారం గంగమ్మ జాతరను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మట్టితో గంగమ్మ ప్రతిమను చేసి పట్టువస్త్రాలు, ఆభరణాలు, వివిధ రకాల పుష్పాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. పొంగళ్లు పెట్టి దూపదీప నైవేద్యాలు సమర్పించారు.

### ఎస్‌జీఎస్‌లో ఘనంగా మాతృభాషా దినోత్సవం



మాతృభాషా దినోత్సవంలో అధ్యాపకులు, విద్యార్థులు

తిరుపతి సిటీ: స్థానిక ఎస్‌జీఎస్ ఆర్ట్స్ కళాశాలలో బుధవారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ బి సత్యనారాయణ మాట్లాడుతూ మాతృభాషను సంరక్షించుకోవలసిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు. ఆధునిక యుగంలో విద్యార్థులకు ఎంతో అవసరమైన ఇంగ్లీషు భాషపై పట్టు సాధించాల్సి అవసరం ఉందన్నారు. అనంతరం జరిగిన వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. పద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ నారాయణమ్మ మాట్లాడుతూ అమ్మ ఒడి, బడి, గుడి మాతృభాషకు నిలయాలన్నారు. తెలుగు విభాగాధిపతి క్రిష్ణవేణి, భువనేశ్వరి, విద్యులత, వసుధ, అన్నపూర్ణ, రమేష్, వరప్రసూన, కస్తూరి, శోభ, అన్నమ్మ, రచయిత కన్నయ్య పాల్గొన్నారు.

### ప్రొఫెసర్ దేవప్రసాద్ రాజుకు అరుదైన గౌరవం



సేతు గుణశేఖరన్ పురస్కారాన్ని అందుకుంటున్న దేవప్రసాద్‌రాజు

తిరుపతి సిటీ: ఎస్వీయూ ఫిజిక్స్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన ప్రొఫెసర్ బి.దేవప్రసాద్ రాజుకు ప్రముఖ శాస్త్రవేత్త సేతు గుణశేఖరన్ పురస్కారం లభించింది. భౌతిక శాస్త్రంలో బోధన, పరిశోధన, విస్తరణ రంగాల్లో ఆయన చేసిన కృషికి గుర్తింపుగా తమిళనాడుకు చెందిన శ్రీ విద్యా ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఈ పురస్కారానికి ఎంపిక చేసింది. తమిళనాడు రాష్ట్రం క్రిష్ణగిరి జిల్లా కట్టేరిలో బుధవారం జరిగిన అంతర్జాతీయ సదస్సులో కళాశాల నిర్వాహకులు ఆయనకు పురస్కారాన్ని అందజేసి సత్కరించారు. ఆయన ఇప్పటికే వందకుపైగా పరిశోధనా వ్యాసాలు రాశారు. ప్రస్తుతం ఆయన ఎస్వీయూ రీసెట్ కన్వీనర్‌గా వ్యవహరిస్తున్నారు. వర్సిటీ అధ్యాపకులు, సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు.

### శ్రీవారి సేవలో ప్రముఖులు



డ్రమ్స్ శివమణి

తిరుమల: శ్రీవారిని బుధవారం రాష్ట్ర మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు, డ్రమ్స్ శివమణి దర్శించుకున్నారు. వీరికి ఆలయ అధికారులు ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు చేశారు. అధికారులు లడ్డు, ప్రసాదాలతో సత్కరించారు.

# రాష్ట్రంలో విద్యకు పెద్దపీట



రూ.2 కోట్లతో తరగతి భవనాలకు భూమి చేస్తున్న మోహిత్‌రెడ్డి, ఎంపీపీ బాలం యువగంధర్‌రెడ్డి, దాత వలసారెడ్డి శివప్రసాద్‌రెడ్డి

- తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి
- ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తరగతి గదుల నిర్మాణానికి భూమి పూజ
- రూ.2 కోట్ల సాయం అందించడం గొప్ప విషయం

భాకరాపేట : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రాష్ట్రంలో విద్యకు పెద్ద పీట వేశారని తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి తెలిపారు. జిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్ వలసారెడ్డి సిద్ధరామిరెడ్డి జ్ఞాపకార్థం ఆయన తనయుడు వలసారెడ్డి శివప్రసాద్‌రెడ్డి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్ఫూర్తితో రూ.2 కోట్లతో చిన్నగొట్టిగల్లులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తరగతి గదుల నిర్మాణానికి పూనుకున్నారు. బుధవారం భూమి పూజ చేపట్టారు. ఇందులో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని భూమి పూజ చేశారు. ఆయన మాట్లాడుతూ విద్యాభివృద్ధికి సంకల్పించే వారు చరిత్రలో నిలిచిపోతారని తెలిపారు. కళాశాలలో తరగతి గదుల నిర్మాణానికి రూ.2 కోట్ల ఆర్థిక సాయం అందిస్తున్న శివప్రసాద్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 13 గదులు ఉన్నాయని తెలిపారు. ఇందులో కళాశాల కార్యాలయం-1, తరగతి గదులు-6, స్టాఫ్ రూమ్-1, లాబ్స్-4, లైబ్రరీ-1, చొప్పన నార్మిణం చేపట్టనున్నారు. నిర్మాణాల అనంతరం వలసారెడ్డి సిద్ధరామిరెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలగా నామకరణకు ఇంటర్మీడియట్ బోర్డు ఆమోదం తెలిపినట్లు శివప్రసాద్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో వలసారెడ్డి కృష్ణారెడ్డి, ఎంపీపీ బాలం యుగంధర్ రెడ్డి, జెడ్పీటీసీ స్వరూప, సర్పంచ్ మనోహర్, పార్టీ మండల అధ్యక్షుడు కొండారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఖదీర్‌అహ్మద్, డివిజన్ అధ్యక్షుడు అక్బర్, బావాజీ, నాయకులు భాస్కర్‌రెడ్డి, విద్యానికేతన్ ప్రిన్సిపాల్ పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చేసిన మేలును గుర్తించి ఆశీర్వదించండి



గ్రామస్తులకు సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న చెవిరెడ్డి ధ్యానేష్ రెడ్డి

రామచంద్రాపురం: చంద్రగిరి నియోజకవర్గ వ్యాప్తంగా జరిగే అభివృద్ధి, సంక్షేమాలు యధావిధిగా కొనసాగాలంటే వచ్చే ఎన్నికల్లో జగనన్నను మరోసారి గెలిపించాలని చెవిరెడ్డి ధ్యానేష్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆయన బుధవారం కమ్మకండ్రిగ పంచాయతీ కమ్మకండ్రిగ, మిట్టూరు, మిట్టూరు ఏఏడబ్ల్యూ, గంగిరెడ్డిపల్లి తూర్పు వీధి, గెరికచేనుపల్లి, కమ్మకండ్రిగ ఏఏడబ్ల్యూ, హెచ్‌డబ్ల్యూలలో పల్లెబాట కార్యక్రమం నిర్వహించారు. ఆయనకు ప్రతి గడపలోనూ మహిళలు మంగళహారతి పట్టారు. ఆయన ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల జాబితాను అందజేశారు. జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ బ్రహ్మానందరెడ్డి, జెడ్పీటీసీ ఢిల్లీరాణి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ చంద్రశేఖర్‌రెడ్డి, ఉపసర్పంచి వేణు, ఎంపీటీసీ మునీంద్ర యాదవ్, డివిజన్ అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి, బాబుయాదవ్, భానుకుమార్‌రెడ్డి, యశ్వంత్, బీకెరెడ్డి, పుష్పకాంత్‌రెడ్డి, దేవరాజులు, భాస్కర్‌రెడ్డి, మారయ్య, భాస్కర్ రాయల్, మురళి, ముక్కోటి, కెకెవీపురం మాజీ సర్పంచి జ్యోతి పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పెళ్లి కానుక పంపిణీ



పనపాకంలో పెళ్లి కానుక అందజేస్తున్న నేతలు



ఐతేపల్లిలో ..



పాకాల: పెళ్లి కానుక అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



పాకాలలో..

చంద్రగిరి: పనపాకం పంచాయతీ కోనంగివారిపల్లికి చెందిన రమేష్ బాబు, తనూజ, ఐతేపల్లి పంచాయతీ పులిత్తివారిపల్లికి చెందిన రేష్మ, కృష్ణవంశీకి వివాహం నిశ్చయమైంది. వారికి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి బంగారు తాళిబొట్టు, వెండి మెట్టెలు, బాచికం, మహూర్తపు పట్టు వస్త్రాలు, శ్రీవారి లడ్డూ ప్రసాదం, అమ్మవారి పసుపు-కుంకుమతో కూడిన పెళ్లి కానుక పంపించారు. వాటిని బుధవారం సింగిల్ విండో ఛైర్మన్ వరలక్ష్మీ, సర్పంచ్ ఫాజిలా నూతన వధూవరులకు అందజేశారు. డాక్టర్ రెడ్డెప్ప, మాతయ్య, మునిరాజ, మల్లం రాజశేఖర్, అంజద్‌ఖాన్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

**పాకాలలో..**

పాకాల: మండలంలోని దామలచెరువు పంచాయతీ మౌలాలిపేటకు చెందిన నూతన వధూవరులు పి.షరీఫ్, రుక్సార్, అలాగే జగనన్న కాలనీకి చెందిన ఎ.షారుక్, డి.బీబీ అయేషాకు చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డిభాస్కర్‌రెడ్డి బంగారు నల్లపూసల దండ, బట్టలు, వెండి మెట్టెలు, స్వీట్స్, గ్రీటింగ్ కార్డుతో కూడిన పెళ్లి కానుక పంపించారు. వాటిని బుధవారం ఉపసర్పంచ్ ఇమ్రాన్, కో-ఆప్షన్ మెంబర్ ఖాజామస్తాన్, లోకేష్ అందజేశారు.

### తిరుచ్చిపై సీతారామలక్ష్మణుల కటాక్షం



బంగారు తిరుచ్చిపై భక్తులకు దర్శనమిస్తున్న స్వామి, అమ్మవార్లు

చంద్రగిరి: శ్రీనివాసమంగాపురంలోని కల్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయ అనుబంధ సీతారాముల ఆలయంలో స్వామి, అమ్మవార్లకు బుధవారం ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి జన్మనక్షత్రం పునర్వసు సందర్భంగా ఉదయం స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం సాయంత్రం సీతారామలక్ష్మణులు బంగారు తిరుచ్చిపై నాలుగు మాడ వీధుల్లో ఊరేగుతూ భక్తులను అనుగ్రహించారు. ఆలయ స్పెషల్ డిప్యూటీ ఈఓ వరలక్ష్మీ, ఆలయ ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్, అర్జితం ఇన్‌స్పెక్టర్ ధనశేఖర్ పాల్గొన్నారు.

### ఘనంగా టీటీడీ పాఠశాలల వార్షికోత్సవం

తిరుపతి ఎడ్యుకేషన్: తిరుపతిలో టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కోదండరామ స్వామి ఇంగ్లీష్ మీడియం పాఠశాల 36వ క్రీడా, వార్షికోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా టీటీడీ రిటైర్డ్ విద్యాశాఖాధికారి కె.నాగరాజు పాల్గొన్నారు. టీటీడీ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులు సత్ప్రవర్తన, క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. తిరుపతి డీవైఈవో ఆనందరెడ్డి, ఎంఈవో బాలాజీ మాట్లాడుతూ రానున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని కోరారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. హెచ్‌ఎం సురేంద్రబాబు, రిటైర్డ్ హెచ్‌ఎం బీఎస్‌ఆర్.శర్మ తదితరులు పాల్గొన్నారు. అలాగే వేంకటేశ్వర ప్రాచ్యోన్నత పాఠశాల 68వ క్రీడా, వార్షికోత్సవం, అలాగే ఎస్‌జీఎస్ ఉన్నత పాఠశాల 39వ క్రీడా, వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. టీటీడీ న్యాయాధికారి వై.వీర్రాజు, చీఫ్ ఆడిట్ ఆఫీసర్ కేఎస్.శేషశైలేంద్ర మాట్లాడారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఆకాంక్షించారు. పాఠశాల హెచ్‌ఎం చంద్రయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అర్హతే ప్రామాణికం



పల్లెబాటలో చెవిరెడ్డి మంజుల, ఎంపీపీ ఊటుకూరి రెడ్డెమ్మ, ఇతర నాయకులు



పథకాల గురించి వివరిస్తున్న మంజుల

- జనం చెంతకే సంక్షేమం
- జగనన్న పాలనలో మధ్యవర్తిత్వం లేదు
- పథకాల అమలులో పారదర్శకత

భాకరాపేట : అర్హతే ప్రామాణికంగా లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత జగనన్నది అని చెవిరెడ్డి మంజుల పేర్కొన్నారు. బుధవారం ఎర్రావారిపాళెం మండలం కమల్లయ్యగారిపల్లె పంచాయతీలో పల్లెబాట కార్యక్రమం సాగింది. ఈ కార్యక్రమంలో భాగంగా చెవిరెడ్డి మంజుల ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా సంక్షేమ పథకాలు అందించడంలో జగనన్న కుల, మత, ప్రాంతీయ, వర్గ బేధాలు లేకుండా అమలు చేస్తున్నారన్నారు. అర్హత ఉన్న వారందరికీ పథకాలు నేరుగా వారి ఇంటికే వచ్చి చేరుతున్నాయన్నారు. అలాగే చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టారన్నారు. జగనన్న సంక్షేమం, తుడా ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధికి ప్రతి పల్లెలోనూ స్పష్టంగా కనిపిస్తోందన్నారు. జగనన్న సంక్షేమం, అభివృద్ధిని గుర్తించి ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థిని అఖండ మెజారిటీతో గెలిపించుకోవాలని అభ్యర్థించారు. పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఊటుకూరి రెడ్డెమ్మ, జెడ్పీటీసీ సభ్యుడు కరుణాకర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు నాగార్జునరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ చెంగల్‌రెడ్డి, నెరబైలు డివిజన్ పార్టీ అధ్యక్షుడు గుణశేఖర్‌రెడ్డి, సర్పంచ్ వెంకట్రామిరెడ్డి, పంచాయతీ అధ్యక్షుడు సురేంద్రరెడ్డి, ఉప సర్పంచ్ సాంబశివాచారి, పార్టీ నాయకులు కృష్ణయ్య, తిమ్మారెడ్డి, జయంత్, నాగార్జున, సన్ని, సుబ్రమణ్యంరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గంగమ్మకు హర్షిత్‌రెడ్డి ప్రత్యేక పూజలు



అమ్మవారిని దర్శించుకుంటున్న చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి

చంద్రగిరి: మండపంపల్లిలో బుధవారం గంగ జాతరను ఘనంగా నిర్వహించారు. బుధవారం ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు సామూహికంగా పొంగళ్లు, కుంభాలను సమర్పించారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి ఆలయానికి చేరుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం అమ్మవారి శిరస్సును గ్రామంలో ఊరేగించి నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మురగయ్య, ఎంపీపీ హేమేంద్రకుమార్ రెడ్డి, మొరా గురుమూర్తి యాదవ్, వైస్ ఎంపీపీ వెంకటరత్నం, మట్టా మధుసుదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి ఆదరించండి



సంక్షేమ పథకాలను వివరిస్తున్న పులికేశవమూర్తిరెడ్డి, నాయకులు

పాకాల: చంద్రగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా ఛైర్మన్, వైఎస్సార్ సీపీ చంద్రగిరి నియోజకవర్గ సమన్వయ కర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి చేసిన అభివృద్ధిని చూసి ఆదరించాలని ఆ పార్టీ పాకాల మండల రాజకీయ వ్యవహారాల ఇన్‌చార్జ్ పులికేశవమూర్తిరెడ్డి తెలిపారు. ఆయన బుధవారం పుల్లావాండ్లపల్లి, కొండకిందపల్లి దళితవాడ, కొండకిందపల్లి, నడింపల్లి, పెరుమాళ్లగుడిపల్లి, పెరుమాళ్లగుడిపల్లి దళితవాడలో గడప గడపకూ పాదయాత్ర కార్యక్రమం చేపట్టారు. ఆయనకు ప్రతి ఇంటా ఘన స్వాగతం పలికారు. ఆయన గడప గడపకూ వెళ్లి వారు పొందిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి పనులను వివరించారు. ప్రతి పంచాయతీలోనూ సచివాలయాలు, ఆర్‌బీకేలు, హెల్త్ క్లినిక్‌లు, యోగా ధ్యాన మందిరాలు, కమిటీ హాళ్లు, ఆర్‌వో మినరల్ వాటర్ ప్లాంట్లు, రచ్చబండలు, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, బీటీ రోడ్లు, మెటల్ రోడ్లు నిర్మించినట్టు గుర్తు చేశారు. అలాగే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ప్రజల ఆరోగ్యం కోసం అనేక చర్యలు తీసుకున్నట్టు చెప్పారు. ముఖ్యంగా మెడికల్ క్యాంపులు ఏర్పాటుచేసి 36 పరీక్షలు చేయించి మందులు పంపిణీ చేసినట్టు తెలిపారు. నూతన వధూవరులకు పెళ్లి కానుక, పండుగలకు కానుకలు అందజేస్తున్నారని తెలిపారు. తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థిని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ లోకనాథం, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ వల్లివేడు విక్రమ్‌రెడ్డి, పార్టీ కన్వీనర్ నంగా నరేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు హరిప్రసాద్‌రెడ్డి, కపిలేశ్వర్‌రెడ్డి, స్టేట్ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ రఘుపతి, కో-ఆప్షన్ మెంబర్ ఖాజామస్తాన్, రహీం, వినాయక, మనోహర్‌రెడ్డి, లింగయ్యనాయుడు, లోకేష్, సర్పంచ్ బుజ్జమ్మ, రామ్మూర్తి, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మాతృభాషను కాపాడుకుందాం



తెలుగుతల్లి చిత్ర పటానికి పూజలు చేస్తున్న అధ్యాపకులు

పాకాల : మాతృభాష తెలుగును కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మొహిద్దీన్‌బాషా తెలిపారు. కళాశాలలో బుధవారం అంతర్జాతీయ తెలుగు భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. తెలుగు తల్లి చిత్ర పటానికి పూలమాల వేసి పూజలు చేశారు. తెలుగు అధ్యాపకులు ఈశ్వర్‌బాబు మాట్లాడుతూ మాతృభాష దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. మాతృభాషలో మంచి ప్రావీణ్యం ఉంటే ఇతర భాషలను సులభంగా నేర్చుకోవచ్చన్నారు. విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. వైస్ ప్రిన్సిపాల్ సురేంద్ర, అధ్యాపకులు మాళిలామణి, మోహన్ బెహర, మాధవి, ఆదిశేఖర్‌రెడ్డి, రమణమ్మ, రవి, విష్ణుప్రియ, లక్ష్మీప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

## మామిడిలో తేలికపాటి నీటి తడులు ఇవ్వండి



రైతులకు సూచనలిస్తున్న ఉద్యానవన అధికారి సునీల్

రామచంద్రాపురం: మామిడిలో తేలికపాటి నీటి తడులు ఇవ్వాలని ఉద్యానవన అధికారి సునీల్ అన్నారు. మండలంలోని మిట్టకండ్రిగలో బుధవారం మామిడిలో రైతులు తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం మండలంలో 4 వేల ఎకరాల విస్తీర్ణంలో మామిడి సాగు ఉన్నట్టు తెలిపారు. మామిడి చెట్లకు తేలికపాటి నీటి తడులు ఇవ్వడం వల్ల మొగ్గలు విచ్చుకుని పూత లేదా ఇగురు వస్తుందని చెప్పారు. పూత దశలో తేనె మంచు పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ఒక గ్రాము బుప్రోపెజిన్, అసిఫేట్‌ను లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలన్నారు. తామర పురుగులు, మంగు నివారణకు ఫ్రూట్ కవర్స్‌ను వాడుకోవాలని సూచించారు. ఇతర సలహాలు, సూచనల కొరకు రైతులు వారి గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాలలో సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ఢిల్లీరాణి, కీర్తన, రైతులు పాల్గొన్నారు.

### మామిడిలో సస్య రక్షణతో అధిక దిగుబడి



మామిడి తోటలను పరిశీలిస్తున్న ఉద్యాన అధికారిణి ఎస్.శైలజ

పాకాల : మామిడిలో సస్య రక్షణ చర్యలు తీసుకోవడం ద్వారా అధిక దిగుబడి సాధించవచ్చని చంద్రగిరి ఉద్యాన అధికారిణి ఎస్.శైలజ తెలిపారు. ఆమె బుధవారం దామలచెరువు, మొగరాల పంచాయతీల్లో మామిడి తోటలను పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ మామిడిలో పూత రావడానికి అనుకూలమైన వాతావరణం లేకపోవడంతో పూతకు బదులుగా చిగుర్లు, తక్కువ శాతం పూత రావడం గమనించామన్నారు. ఈ కారణంతో తేనెమంచు పురుగు, తామర పురుగు ఉధృతి అధికమయ్యే అవకాశం ఉందని తెలిపారు. మామిడి తోటల్లో పిందె బఠాణీగింజ పరిమాణం, బత్తాయి కాయ పరిమాణం, కాయ కోతకు వచ్చే సమయంలో నీటిని 3 దఫాలుగా అందించాలని పేర్కొన్నారు.

## డేటా విశ్లేషణలో గణాంక శాస్త్రానిది ప్రధాన భూమిక



విజేతలకు బహుమతులు అందజేస్తున్న అధ్యాపకులు

తిరుపతి సిటీ : ప్రతి రంగంలోనూ డేటాను విశ్లేషణ చేయడంలో గణాంక శాస్త్రం ప్రధాన భూమిక పోషిస్తోందని ఎస్‌జీఎస్ కళాశాల ప్రిన్సిపాల్ బి సత్యనారాయణ తెలిపారు. ఎస్‌జీఎస్ కళాశాల సమావేశ మందిరంలో బుధవారం నేషనల్ శ్యాంపుల్ సర్వే ఆఫీస్ (ఎన్ఎస్ఎస్‌వో) కడప ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో డేటా సైన్స్ వినియోగం, ఆవశ్యకత, ఉపాధి అవకాశాలు అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మానవుని జీవితంలో డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, మెషిన్ లర్నింగ్ వంటి రంగాల్లో గణాంక శాస్త్ర ఆవశ్యకత ఎంతో ఉందన్నారు.
డేటాను విశ్లేషించి దాని నుంచి తీర్మానాలను రూపొందించేందుకు గణాంక శాస్త్రం అవసరమన్నారు. అనంతరం గణాంకశాస్త్ర ప్రాముఖ్యతపై నిర్వహించిన క్విజ్‌లో ప్రతిభ చూపిన ఎస్‌డీహెచ్ఆర్, ఎమరాల్డ్స్, సీకాం విద్యార్థులకు బహుమతులు, ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఎన్ఎస్ఎస్‌వో ఉప సంచాలకులు ఈ రమేష్, వైస్ ప్రిన్సిపాల్ చంద్రకేశవులు తదితరులు పాల్గొన్నారు.